# సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష

- పేద ప్రజల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం
- ఎన్నికలు ఎప్పుడైనా బీఆర్ఎస్‌దే విజయం
- గట్టుమళ్ళ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా



**శామ్, మార్చి29(కెరటం ప్రతినిధి)**

రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, కార్యకర్తల కృషి బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్షగా నిలుస్తాయని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. లక్ష్మిదేవిపల్లి మండలం గట్టుమళ్ళ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమం బీఆర్ఎస్ తోనే సాధ్యమని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని మరోసారి బిఆర్ఎస్ 100 కు పైగా సీట్లు గెలిచి తెలంగాణ రాష్ట్ర సీఎంగా కెసిఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని స్పష్టం చేశారు. ఎన్నికలు ఎప్పుడైనా బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎంత కృషి చేస్తున్నారో ప్రజలకు తెలుసన్నారు. ప్రతిపక్షాల మాయమాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు పండుగ వాతావరణం తలపిస్తున్నాయన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం గురించి ప్రజలకు తెలుసని, సంక్షేమ పథకాలతో ఎంతో మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర రావు, ఎంపిపి భుక్య సోనా, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, నాయకులు కాసుల వెంకట్, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వజ్జా రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, ఎంపీటీసీ జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ, కో ఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్, సర్పంచ్‌లు బట్టు పవిత్ర, మాడం సుజాత, బక్కయ్య, ఉపసర్పంచ్ లగడపాటి రమేష్, డైరెక్టర్లు శేషాద్రి వినోద్, బాలకృష్ణ, రైతు సమన్వయ కమిటీ సభ్యులు కృష్ణార్జున్ రావు, నాయకులు బరపాటి ప్రసాద్, బరపాటి శ్రీను, రమణా రెడ్డి, బట్టు రమేష్, పూర్ణ, ఓంజి, బట్టు కనకరాజు, రామకోటి, బరపాటి పట్టాభి, దేవరగట్ల శేషగిరిరావు, రమణారెడ్డి, బరపాటి శ్రీను, రమేష్, రాంజీ, ఐకె సత్యనారాయణ, తుంపూరి ప్రసాద్, మండే వెంకట్, శ్రీరామ్, చిరంజీవి, అమ్రు, సంపత్, బోడ గణేష్, కేకే శ్రీను, పోస్ట్ ఆఫీస్ వాసు, మున్నా, పెయింటర్ రాజేష్, పోకల నగేష్ బిఆర్ఎస్ పార్టీ వివిధ కమిటీల అధ్యక్షులు, సభ్యులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు టీఎస్ పీఎస్సీ డేటా ఎక్కడిది?

- కేటీఆర్ ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి
- టీఎస్ పీఎస్సీ చైర్మన్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**శామ్, మార్చి29(కెరటం ప్రతినిధి)**

టీఎస్ పీఎస్సీ పేపర్ లీకేజీతో కేసీఆర్ కుటుంబానికి సంబంధం ఉందన్న విషయం రోజు రోజుకు బలపడుతుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.ప్రశ్నపత్రాల లీకేజీ కేసు సీబీఐకి అప్పగించాలని,కేటీఆర్‌ను మంత్రి పదవి నుండి తొలగించాలని,టీఎస్ పీఎస్సీ చైర్మన్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలనే డిమాండ్ తో బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేసు డేటా మంత్రి కేట్ కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు ? టీఎస్ పిఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డి ఇచ్చారా లేక కమిషన్ సబ్యులు ఇచ్చారా చెప్పాలని డిమాండ్ చేశారు.టీఎస్ పిఎస్సీ తో అసలు కేటీఆర్ కు ఏం సంభందం ? ఆయన ఏ హొదాలో పేపర్ లీకేజీ పై డేటాతో మాట్లాడారని ప్రశ్నించారు.తనకేం సంబంధం లేదంటూనే టీఎస్ పీఎస్సీ తరుపున వకాల్తా పుచ్చుకున్నట్టు మాట్లాడుతున్నారన్నారు. పేపర్ల లికేజీతో ఐటీ శాఖకు ప్రత్యక్ష సంభందం ఉందన్న విధంగా కేటీఆర్ మాట్లాడుతూన్నారని, పేపర్ లీకేజీ సమయంలో జనార్దన్ రెడ్డి మీడియా తో మాట్లాడారని,మళ్ళీ ఆయన మీడియా ముందుకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు.ఆయన చెప్పాల్సిన విషయాలు కేటీఆర్ ఎందుకు చెపుతున్నారని నిలదీశారు.కేసును పక్కదారి పట్టించేందుకు,ప్రభుత్వ పెద్దలను తప్పించేందుకు సర్కారు కేసును సిట్ కు అప్పగించిందని,రాష్ట్రంలో సంచలన ఘటనలు జరిగి అందులో ప్రభుత్వ పెద్దల పాత్ర ఉందని తెలిస్తే ప్రభుత్వం వెంటనే సిట్ ను నియమిస్తుందని,ఎంసెట్ పేపర్ లీక్,డ్రగ్స్,నాయిమ్ కేసుల్లో ఇప్పటివరకు సిట్ ఒక్క నివేదిక ఇవ్వాలేదు,నిందితులపై చర్యలు కూడా తీసుకోలేదని విమర్శించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి,జెట్టి ఆనందరావు, మాలోత్ వీరు నాయక్, వంగా రవిశంకర్, చెనిగారపు నిరంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## కొత్తగూడెంలో స్వచ్ఛత మార్షల్ మార్చ్

**ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**

**శామ్, మార్చి29(కెరటం ప్రతినిధి)**

తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత మార్షల్ మార్చ్‌ని ఎమ్మెల్యే వనమా వేంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం స్వచ్ఛతోత్సవ్-2023, 'ఉమెన్ లీడ్ శానిటేషన్' కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ రఘు వార్డులలో విడివిడిగా రాలీ ప్రారంభించి 36 వార్డుల మహిళలు రైల్వే స్టేషన్ దగర ఒక్కటిగా కలిసి కాపు సీతాలక్ష్మి పుర మహిళలతో స్వచ్ఛ ప్రతిజ్ఞా చేపించి పెద్ద ఎత్తున రైల్వే స్టేషన్ నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 35వార్డు కౌన్సిలర్ రుక్మెందర్ బండారి, 21వ వార్డు కౌన్సిలర్ మాదా సత్యవతి, 17వార్డు కౌన్సిలర్ గుమ్మడెల్లి కల్యాణి దుర్గ, 24వ వార్డ్ కౌన్సిలర్ బలిశెట్టి సత్యభామ, 16వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి, 11 వార్డు కౌన్సిలర్ బుక్యా శ్రీనివాస్, మెప్మా డిఎంసి రాజేష్, టిఎంసిలు నాగయ్య, వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు అశోక్, వీరభద్ర చారి, సిఓలు సరిత, శాంతన బాబు, మౌలల్,రిసోర్స్ పర్సన్, శాని టరీ జవాన్లు, మహిళా పారిశ్యుధ కార్మికులు, మహిళలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## సర్వాంగ సుందరంగా ముస్తాబైన భద్రాద్రి

**శ్రీరామనవమి మహోత్సవ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**శామ్, మార్చి29(కెరటం ప్రతినిధి)**

శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం మహోత్సవాల నిర్వహణకు సర్వాంగ సుందరంగా ముస్తాబైన భద్రాద్రి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. బుధవారం ఉదయం నుండే భద్రాచలానికి భక్తుల రాకడ ప్రారంభమైనట్లు ఆయన చెప్పారు. మిథిలా స్టేడియంలో ఏర్పాట్లును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల రద్దీతో కోలహలంగా భద్రాచలం ఆహ్లదకరంగా ఉన్నదని చెప్పారు. ఉదయం నుంచి భద్రాచలానికి భక్తుల రద్దీ ప్రారంభమైనట్లు చెప్పారు. జిల్లా యంత్రాంగం సేవలో నిమగ్నమైనట్లు చెప్పారు. ప్రతి భక్తుడు వేడుకలు వీక్షించేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. వేడుకలు వీక్షణకు ప్రతి సెక్టార్ లో ఎల్ఈడిలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సెక్టార్లలో భక్తులకు మంచినీరు,మజ్జిగ, బిస్కెట్స్ ఉచిత పంపిణీ చేస్తూన్నట్లు ఆయన తెలిపారు. సేవలు పర్యవేక్షణకు ప్రతి సెక్టార్ కు ప్రత్యేక అధికారులు కేటాయింపు చేసినట్లు చెప్పారు. వైద్య సేవలు నిర్వహణకు అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటుతో పాటు అత్యవసర కేంద్రాల్లో మందులు, ఓఆర్ఎస్ పాకెట్లు, అంబులెన్స్ లు, సిపిఆర్ సేవలు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. భక్తులకు సమాచారం అందించుటకు ప్రధాన కూడళ్ళలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి సమాచార కేంద్రంలో స్వామి వారి సేవలు, బస్సులు, రైళ్లు, అత్యవర వైద్య కేంద్రాలు, తలంబ్రాలు, ప్రసాదాల కౌంటర్లు వివరాలు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిరంతర పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టనున్నామని చెప్పారు. ఏదేని అత్యవసర సేవలకు భద్రాచలం ఆర్డిఓ కార్యాలయంలో 08743-232444 కంట్రోల్ రూము ఏర్పాటు చేశామని భక్తులు ఫోన్ ద్వారా సహాయం పొందాలని చెప్పారు.భక్తులు జిల్లా యంత్రాంగం సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ డా వినీత్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఈఓ రమాదేవి అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.